


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 09-07-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 237 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## దేశానికి ఇది స్వర్ణ యుగం

వరంగల్‌లో రూ.6109 కోట్ల పనులకు మోడీ శంకుస్థాపన

కేసీఆర్‌ది అత్యంత అవినీతి ప్రభుత్వం: మోదీ

స్కామ్‌తో యువతకు మోసం

వరంగల్ సభలో ప్రధాని మోదీ

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వరంగల్ : దేశాభివృద్ధిలో తెలుగువారి ప్రతిభ కీలకంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశానికి ఇది స్వర్ణ యుగమని చెప్పారు. వరంగల్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్పసభ వేదికగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. హనుమకొండలో రూ.6,109 కోట్ల విలువైన పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. రూ.521 కోట్లతో రైలు వ్యాగన్ల కర్మాగార నిర్మాణానికి, రూ.2,147 కోట్లతో జగిత్యాల-కరీంనగర్-వరంగల్ జాతీయరహదారి పనులకు, రూ.3,441 కోట్లతో మంచిర్యాల-వరంగల్ జాతీయరహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం తరువాయి 2లో..

## రైతు రాజ్యమే ప్రభుత్వ లక్ష్యం

- బీమా పరిహారం రూ.1,117 కోట్ల పంపిణీకి శ్రీకారం
- చంద్రబాబు గజ దొంగల ముఠా మొసలి కన్నీరు
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



అమరావతి, (విజయభాను న్యూస్) : దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల అకౌంట్లలో పంట బీమా పరిహారం జమ చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెల్లడించారు. అనంత పురం జిల్లా కళ్యాణదుర్గంలో శనివారం వైఎస్సార్ రైతు దినోత్సవం కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొన్నారు. 2022 ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు లబ్ధి కలిగిస్తూ బీమా పరిహారం విడుదల చేశారు. ఈ సందర్భంగా బహిరంగసభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. బీమా పరిహారం రూ.1,117 కోట్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా 10.2 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు.

ఐదేళ్లలో చంద్రబాబు బీమా పరిహారంగా రైతులకు చెల్లించింది కేవలం తరువాయి 2లో..



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖరెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ఆర్ జిల్లా, ఇడుపుల పాయలో వైయస్సార్ ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించి, ప్రార్థన నిర్వహించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్.భారతి దంపతులు, వైయస్.విజయమ్మ,, స్వర్ణమ్మ మరియు కుటుంబసభ్యులు.



## వాతావరణ పరిస్థితులకు అనుకూలంగానే ప్రాజెక్టులుండాలి

**అహ్మదాబాద్‌లోని మేయర్ల సదస్సులో విశాఖ మేయర్ ప్రసంగం**



విశాఖపట్నం(విజయభాను న్యూస్): ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నగరాల్లో వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పలు ప్రాజెక్టులు తయారు కావాలని, వాటి వల్లే ఆయా స్థానిక సంస్థల ఆర్థిక అవసరాలపైనా అవి ప్రభావం చూపుతాయని విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరుగుతున్న జీ-20, యూ-20సదస్సులో భాగంగా ఆమె ప్రసంగించారు. వాతావరణ ప్రాజెక్టుల్ని మదింపు చేసుకునేందుకు, ఆయా ప్రాజెక్టుల్ని అమలు చేసేందుకు కూడా నగరాల సామర్థ్యాన్ని పెంచడమే ప్రస్తుతం మన చేతిలో ఉన్న సవాల్‌గా ఆమె అభివర్ణించారు.

ఈ కార్యాచరణ ప్రణాళికలు, ప్రాజెక్టుల్ని అభివృద్ధి చేయడానికి అడ్డంకుల్ని తొలగించడంలో కూడా ఆ వ్యవస్థ సహాయపడుతుందన్నారు. అందుకోసం నిధుల సమకూర్పు కూడా అవసరమేనని మేయర్ అన్నారు. 'క్లయిమేట్ ఫైనాన్స్ ఇంప్లిమెంటేషన్ మెకానిజంను ప్రోత్సహించేందుకు విశాఖ ప్రయత్నాలు చేస్తుందని స్పష్టం చేశారు.

## విశాఖలో ఇంకేం మిగిలింది?

వైకాపా ప్రభుత్వంపై గంటా ఆగ్రహం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : రుషికొండ బీచ్‌కు జగన్ ప్రభుత్వం ఎంట్రీ టికెట్లు పెట్టడంపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ట్విటర్ వేదికగా వైకాపా అరాచకాలపై ధ్వజమెత్తారు. "వైజాగ్‌లో తాకట్టు పెట్టాలను కున్నవన్నీ పెట్టేశారు.. అమ్మాలనుకున్నవన్నీ అమ్మేశారు.. కూల్చాలను కున్నవన్నీ కూల్చేశారు.. వేయాలనుకున్న పన్నులన్నీ వేసేశారు. ఇప్పుడేమో బీచ్‌ల వద్ద పార్కింగ్ ఫీజులు, ఎంట్రీ ఫీజులు" అని గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

"విశాఖ అంటే అందమైన బీచ్‌లు గుర్తొస్తాయి. సముద్రతీరంలో కాసేపు సేదదీరితే ఒత్తిడి తగ్గుతుందని విశాఖ వాసులు సాయంత్రం అలా బీచ్‌కు వెళ్తుంటారు. ఇకపై 'బ్లూ' ఫాగ్‌గా గుర్తింపు ఉన్న రుషికొండ బీచ్‌కు వెళ్లాలంటే 20 రూపాయలు ఎంట్రీ ఫీజు తరువాయి 2లో..

## నిలిచిన అమర్‌నాథ్ యాత్ర.. చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు

జమ్ము: భారీ వర్షాల కారణంగా వరుసగా రెండో రోజు అమర్‌నాథ్ యాత్ర నిలిచిపోయింది. జమ్ము-శ్రీనగర్ హైవే పై కొండచరియలు విరిగిపడటంతో.. పహల్గాం, బల్తాల్ రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేశారు. దీంతో ఈ యాత్రకు వెళ్లిన వేలాది మంది భక్తులు బల్తాల్, నున్వాన్ బేస్, భగవతి నగర్ బేస్ క్యాంపుల్లోనే ఉండిపోవాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా పంచతర్ణి ప్రాంతంలో దాదాపు 1500 మంది యాత్రికులు చిక్కుకుపోయారు. వీరిలో 200 మంది వరకు తెలుగు యాత్రికులు ఉన్నట్లు సమాచారం.

ఈ తెల్లవారుజామున కురిసిన వర్షాలకు రాంబన్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. ఈ నేపథ్యంలోనే అమర్‌నాథ్ యాత్ర ను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. యాత్రికులు జమ్ము నుంచి బయల్దేరకుండా నిలిపివేసినట్లు చెప్పారు. ఇప్పటికే యాత్ర మధ్యలో ఉన్నవారిని బేస్ క్యాంప్‌ల్లోనే ఉంచినట్లు తరువాయి 2లో..




## పేదలకు ఉన్నత విద్యను చేరువ చేసిన వ్యక్తి వైఎస్ రాజశేఖర రెడ్డి



**- ఏయూలో వైఎస్ రాజశేఖర రెడ్డి కాంస్య విగ్రహం ఆవిష్కరణ**

**- టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బా రెడ్డి**

ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** : పేదలకు ఉన్నత విద్యను చేరవ చేసిన వ్యక్తిగా వై.ఎస్ రాజశేఖర రెడ్డి నిలుస్తారని టీటీటీ చైర్మన్ వై.వి సుబ్బా రెడ్డి అన్నారు. వై.ఎస్.ఆర్ జయంతిని పురస్కరించుకుని ఏయూలో నూతనంగా ఏర్పాటు చేసిన వై.ఎస్.ఆర్ కాంస్యవిగ్రహాన్ని శనివారం ఉదయం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పేదవాడికి ప్రభుత్వం అండగా నిలవాలని మహానేత వైఎస్ఆర్ చెప్పారని, దానికి నేడు ఆయన తనయుడు ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి మరింత ముందుకు తీసుకువెళుతూ సంక్షేమాన్ని ప్రతీ ఇంటికీ అందిస్తున్నారన్నారు. దేశంలో తరువాయి 2లో..

# బీజేపీ మహిళా మోర్చా 12 వ వార్డు లో తనిఖీలు



ఆరిలోవ (విజయభాను న్యూస్) : విశాఖ నగరం లో ఆరిలోవ మండలం లో బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత రాజ్ ఆధ్వర్యం లో 12 వ వార్డులో పలు ప్రాంతాలలో పర్యటన చేస్తూ ప్రజల అవసరాలను తెలుసుకుంటూ స్థానికం గా ఉన్న అంగన్వాడీ కేంద్రం పరిశీలించగా శుభ్రత సరిగా లేకపోవటం గుర్తించి వారి పై పిర్యాదు చేసిందుకు మున్సిపాలిటీ జోనల్ కమిషనర్ మరియు ఆరిలోవ సీఐ సోమశేఖర్ కు ఫిర్యాదు చేశారు. పోలీసు మరియు మున్సిపల్ సిబ్బంది తక్షణమే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం గా నడిపిస్తున్న అంగన్వాడీ కేంద్రాలు గర్భిణులకు పిల్లలకు , బాలింతలకు వారికీ బాసటగా ఉండాలి, కానీ స్థానిక ప్రభుత్వం అలసత్వ ధోరణితో ఆంగవాడి లు సరిగా నడపటం లేదు మా దృష్టి కి వచ్చే ప్రతి వాటిని అధికారులు దృష్టి కి తెచ్చే ప్రజలకు ప్రతి పథకం అందేలా కృషి చేస్తాము అన్నారు. పథకం అమలు లో లోపాలు ఉంటె తేరే వరకు ప్రజల తో బీజేపీ పార్టీ పోరాటం చేస్తుంది అని అన్నారు. ఈ పర్యటన లో వడ్డీ నాగరాజు బిజెపి జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబర్, తిప్పన బోయిన కోటేశ్వరరావు ఆరిలోవ మండల బీజేపీ ఉపాధ్యక్షులు, కొండపల్లి సతీష్ బాబు గారు

ఆరిలోవ మండల మాజీ ప్రధాన కార్యదర్శి, బెహరా సంతోష్ కుమార్ జిల్లా ఓబీసీ మోచ్చ నాయకులు, వార్డు బీజేపీ నాయకులూ ఆరేటి వేణు, సప్పా త్రినాథ్, తులసి, ధన, మీనా, సమీరా, స్పందన, కిషోర్ యాదవ్ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### -ఏకగ్రీవంగా జెమ్స్ నూతన బాడీ ఎన్నిక



విశాఖపట్నం (విజయభాను న్యూస్): గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ మినిస్ట్రీయల్ సర్వీసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ టజెమ్స్ ఊ నూతన బాడీ ఎన్నిక శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగింది. ప్రతి రెండేళ్లకు ఒక్కసారి జరిగే ఎన్నికకు మినిస్ట్రియల్ ఉద్యోగులందరూ సమావేశమయ్యారు. జీవీఎంసీ మినిస్టర్ స్టాప్ నూతన బాడీ ఎన్నుకునేందుకు ఎలక్షన్ అధికారులుగా ఆడిటర్ సూర్యారావు, జీవీఎంసీ రిటైర్డ్ అధికారి కె ఆర్ కె రెడ్డి వ్యవహరించగా వారి సమక్షంలో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు ఎ. అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి ఎ. అప్పలరాజు, ఉపాధ్యక్షులు ఎం.రవి, రాజేష్ ట్రెజరీ వి.సన్యాసిరావు (సన్నీ), ఆర్గనైజింగ్ సెక్రటరీ వి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలు గా వై.శివకుమార్, కె.శివ, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు.

కాగా జెమ్స్ గౌరవ అధ్యక్షులుగా వామనరావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన జెమ్స్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మాట్లాడుతూ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రమేష్, పైడిరాజు, రెవెన్యూ అధికారి బాబురావు, పర్యవేక్షకులు మూర్తి, అప్పారావు, రమణ, నర్సింగరావు, ఈటి శ్రీను, ఆర్ వి రమణ, టి ఎస్ ఎన్ రాజు, మినిస్టీరియల్ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గీతం డిగ్రీ, పిజి కోర్సుల ప్రవేశాలకు 9న కౌన్సిలింగ్

సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న డిగ్రీ మరియు పిజి కోర్సులలో ప్రవేశాలకు గాను జులై 9వ తేదీన గీతం విశాఖ ప్రాంగణంలో అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.ఎస్.రావు తెలిపారు. గీతంలో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారామెడికల్, ఫార్మశీ, నర్సింగ్, ఫిజియోథెరిపి వంటి వృత్తి విద్యాకోర్సులతో పాటు బిఎస్సి, బిఎ, బికామ్ వంటి డిగ్రీ కోర్సులకు ఈ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్ తత్సమాన కోర్సులు పూర్తి చేసిన వారికి బిఎస్సీ బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, స్టాటస్టిక్స్, బిసిఎ, ఫిజియోథెరిపి, బిఫార్మశీ తో పాటు బిఎ ఎల్‌ఎల్‌బి, బిబిఎ, బిఎ లో ఎకనామిక్స్, హిస్టరి, ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్, సోషియాలజి కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు పారా మెడికల్ కోర్సులైన ఆప్టోమెట్రి, మెడికల్ ల్యాబ్‌టెక్నాలజీ, ఎమర్జెన్సి మెడికల్ టెక్నాలజీ, రీనల్ డయాలసిస్ టెక్నాలజీ కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు. డిగ్రీ తత్సమాన అర్హత గల వారికి ఎమ్మెస్సీ డేటా సైన్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రోబయాలజీ, కెమిస్ట్రీ కోర్సులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వీటిలో ప్రవేశం పొంద దలచిన వారు ఆదివారం జరిగే ప్రవేశాల కౌన్సిలింగ్‌కు నేరుగా హజరు కావచ్చునని సూచించారు.

## శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి ఆరోగ్యంపై అవగాహన




మధురవాడ (విజయభాను న్యూస్) : శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాల, మధురవాడ శాఖ ఇన్చార్జ్ ఉషా ఆత్మకూరి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంటి ఆరోగ్యంపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధురవాడ బ్రాంచ్లో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక కళాపోటీలు నిర్వహించారు. రంగులు వేయడానికి కళ్ళజోడుతో పాటు వచ్చే డమ్మీ ఫ్రేమ్ లెన్సు విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆసక్తికరమైన కళాకృతులను చేసారు. ఈ సందర్భంగా వైద్యులు సౌజన్య, శ్రావ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ దైనందిన జీవితంలో కంప్యూటర్పై దృష్టి సారించినందున వారి కళ్ళు మరియు కంటి ఆరోగ్యాన్ని ఎలా చూసుకోవాలో కొన్ని ముఖ్యమైన సూచనలు వివరించారు. న్యాయనిర్ణేతలుగా జయ నరసింహ వ్యవహరించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ధృవపత్రాలు అందజేశారు.

## అల్లూరి ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ఆర్ జయంతి ఉత్సవాలు



పశ్చిమ గోదావరి/ఉండి(విజయభాను న్యూస్) : మండల పరిధిలోని పాందువ్వ గ్రామంలో జన హృదయ నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాందువ్వ గ్రామ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ అల్లూరి వెంకట రామరాజు (రాంబాబు) తొలుత పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాందువ్వ గ్రామ సహాయ కార్యదర్శి తమ్మినేని యువసేన ప్రతినిధి అరివెల్లి బలరాముడు,సీనియర్ నాయకులు దవిలి నాగేశ్వర రావు వైఎస్సార్ విగ్రహంపై పలు రకాల పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన పాదాలపై పడి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రుషికొండ ఎంట్రీ ఫీజు రద్దు చేయాలి

### – దాసరి శ్రీనివాస్



మధురవాడ (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పర్యాటక రంగానికి దూరం చేయాలనే రుషికొండ బీచ్ లో ఎంట్రీ ఫీజులు ఏర్పాటు చేసిందని విశాఖ జిల్లా టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి, 6వ వారి టిడిపి అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక పర్యాటక ప్రాంతాలలో పార్కింగ్ ఫీజులను దండిగా వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారని ఇప్పుడు ఏకంగా బీచులు వద్ద ఎంట్రీ ఫీజులను పెట్టడం సరైనది కాదని హెచ్చరించారు. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టగానే వైజాగ్ లో తాకట్టు పెట్టాలకున్నవన్నీ పెట్టేశారని, అమ్మలనుకున్నవన్నీ అమ్మేశారని, కూల్చాలనుకున్నవన్నీ కూల్చేశారని అలాగే వెయ్యలకున్న పన్నులన్నీ వేసేశారని ఇప్పుడేమో బీచ్ ల వద్ద పార్కింగ్ ఫీజులు, ఎంట్రీ ఫీజులు అంటూ కొత్త పాట పాడుతున్నారని మండిపడ్డారు. వైజాగ్ అంటే అందమైన బీచ్లు గుర్తుకొస్తాయి, సముద్రతీరంలో కాసేపు సేదదీరితే ఒత్తిడి తగ్గుతోందని విశాఖ వాసులు సాయంత్రం అలా బీచ్ కు వెళ్తుంటారు, ఐతే ఇకపై 'బ్లూ' ఫ్లాగ్ గా గుర్తింపు ఉన్న రుషి కొండ బీచ్ కు వెళ్లాలంటే 20 రూపాయల ఎంట్రీ ఫీజు పెట్టడంతో ప్రకృతి ప్రేమికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

తీరం అందాలు ఆస్వాదించడానికి ప్రభుత్వమే అధునాతన హంగులతో బీచ్ లను అభివృద్ధి చేసి పర్యాటకులను నగరవాసులను ఆకట్టుకోవాల్సింది పోయి ఎంట్రీ ఫీజులు పెట్టడం సరైనది కాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపైన పునరాలోచించి ఎంట్రీ ఫీజులు రద్దు చేయాలని ప్రజల తరపున కోరుతున్నట్లు శనివారం ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## నిలిచిన అమర్‌నాథ్ యాత్ర.. చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు

తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా శుక్రవారం కూడా యాత్రను నిలిపివేశారు. దీంతో యాత్రికులను సమీపంలోని బేస్‌క్యాంప్‌లకు తరలించారు. ఈ ఉదయం వారిని యాత్ర కొనసాగించొద్దని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం యాత్రికులంతా షెల్టర్ స్టేషన్లలో సురక్షితంగానే ఉన్నారని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు అనుకూలించిన తర్వాత యాత్రను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు.

62 రోజుల పాటు జరిగే వార్షిక అమర్‌నాథ్ యాత్ర లో దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారు. దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లో 3,888 మీటర్ల ఎత్తులో ఉండే మంచు శివలింగాన్ని దర్శించుకునేందుకు యాత్రికులు పోటెత్తుతారు. ఈ ఏడాది కూడా జులై 1న అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమవ్వగా.. ఇప్పటివరకు 82వేల మందికి పైగా దర్శించుకున్నారు. ఆగస్టు 31 వరకు యాత్ర కొనసాగనుంది.

## దేశానికి ఇది స్వర్ణ యుగం

తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ప్రధాని తెలంగాణ ప్రజలందరికీ అభినందనలు తెలిపారు.

" తెలంగాణ ఏర్పడి 9 ఏళ్లు పూర్తయింది. దేశాభివృద్ధిలో తెలంగాణది కీలక పాత్ర. అభివృద్ధిలోనూ తెలంగాణది ప్రధాన భూమిక. రూ.6వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించుకుంటున్నాం. దేశాభివృద్ధి కోసం శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నాం.

అనేక కారిడార్లను పూర్తి చేసుకుంటున్నాం. హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, ఇండస్ట్రియల్-ఎకనామిక్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో ముఖ్య చారిత్రక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలున్నాయి. కరీంనగర్ గ్రానైట్ పరిశ్రమకు కేంద్రం సహకారం అందిస్తుంది.

రైల్వే ఉత్పత్తుల విషయంలో రికార్డులు సృష్టిస్తున్నాం. తెలంగాణలో రైల్వే రహదారుల కనెక్టివిటీ పెంచుతున్నాం" అని ప్రధాని మోదీ అన్నారు.

## రైతు రాజ్యమే ప్రభుత్వ లక్ష్యం

రూ. 3,411 కోట్లు మాత్రమే అని సీఎం జగన్ చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక రైతులకు చెల్లించింది రూ. 7,802 కోట్లు అని పేర్కొన్నారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలగకుండా ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టామని చెప్పారు. ప్రతి సంవత్సరం మూడు విడతల్లో వైఎస్సార్ రైతు భరోసా అందిస్తున్నామని పేర్కొన్నారు. నాలుగేళ్లలో కోటిన్నర రైతులకు రూ.30,985 కోట్లు రైతు భరోసా ఇచ్చామని చెప్పారు. గ్రామ స్థాయిలోనే ఆర్బీకేలు తీసుకొచ్చి రైతులకు సేవలు అందిస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు.

చంద్రబాబు ఐదేళ్ల పాలనలో రైతులకు అరకొరగా బీమా డబ్బులు చెల్లించారని సీఎం జగన్ తెలిపారు. కానీ, ఇప్పుడు చంద్రబాబు గజ దొంగల ముఠా మొసలి కన్నీరు కారుస్తోందని దుయ్యబట్టారు. కరువు వచ్చినా చంద్రబాబు ప్రభుత్వంలో పరిహారం ఇవ్వలేదని పేర్కొన్నారు. చంద్రబాబు కరువును పారద్రోలాడని విత్తనం మొదలు పంట అమ్మకం వరకు ఆర్బీకే రూపంలో రైతుకు తోడుగా ఉంటున్నామని తెలిపారు. ఏ సీజన్‌లో పంట నష్టం జరిగినా ఆ సీజన్ ముగియక ముందే పరిహారం అందిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. సున్నా వడ్డీకి రైతులకు రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. సున్నా వడ్డీ రుణాల్లో ఏపీ అగ్రగామిగా ఉందని చెప్పారు. పంటలకు గిట్టుబాటు ధర కోసం రూ. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల కోసం నాలుగేళ్లలో రూ. 58,767 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇతర పంటల కొనుగోళ్ల కోసం మరో రూ. 7,633 కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. రైతులకు పగటిపూటే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ఇక, రాష్ట్రంలో రైతులకు ఎప్పటికీ ఉచిత విద్యుత్ ఇచ్చేలా విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నామని సీఎం జగన్ వెల్లడించారు. చుక్కల భూములకు సంపూర్ణ భూహక్కు కల్పించామని.. పశువుల కోసం 340 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. పాడి రైతులకు ఆదాయం వచ్చేలా అమూల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. ఇక, మనకు పాడి పంటలు ఉండే పరిపాలన కావాలా? లేక నక్కలు, తోడేలు ఉండే పాలన కావాలా అని సీఎం జగన్ సూటిగా ప్రశ్నించారు. రైతు రాజ్యం కావాలా? రైతులను మోసం చేసే పాలన కావాలా అని అన్నారు.

రైతుకు తోడుగా ఆర్బీకే వ్యవస్థ కావాలా అని తెలిపారు. దళారీ వ్యవస్థ కావాలా.. పేదల ప్రభుత్వం కావాలా.. పెత్తందారుల ప్రభుత్వం కావాలా అని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వం కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. గతంలో పేద ప్రజలను చంద్రబాబు ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. చంద్రబాబు పాలనలో డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్లిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మోసం చేసే ప్రయత్నం చేస్తారని.. ఇలాంటి నైతికత లేని వ్యక్తిని చంద్రబాబు అంటారని తెలిపారు. వీళ్లలా తనకు అబద్ధాలు చెప్పడం రాదని సీఎం జగన్ చెప్పారు.

## పేదలకు ఉన్నత విద్యను చేరువ చేసిన వ్యక్తి వైఎస్ రాజశేఖర రెడ్డి

ఎవ్వరూ అందించని విధంగా ఉచిత వైద్యం అందించే విధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వర్గీయ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డికే దక్కిందన్నారు. ఆయన చేసిన సంక్షేమం, ప్రజలకు అందించన సేవలు కారణంగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలచిపోయారన్నారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ ప్రగతికి వైఎస్ఆర్ బాటలు వేసారన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యను, వైద్యాన్ని ఉచితంగా అందించే విధంగా మరింత కృషిచేస్తున్నారన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆకస్మిక మరణం తరువాత ఏయూ ఉద్యోగులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా వెంటనే రాష్ట్రంలోనే తొలి విగ్రహాన్ని ఏయూలో ఏర్పాటు చేసామన్నారు. నేడు మాజీ ఎమ్మెల్సీ ఎన్.శేషారెడ్డి సహకారంతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసామన్నారు. అదే విధంగా ఏయూలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఎస్.వి. ప్రేయర్ హాల్ ఆధునీకరణకు సైతం టీటీడీ నుంచి రూ 50 లక్షలు మంజూరు చేయడం పట్ల వై.వి సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తండ్రిని మరపించే విధంగా నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు.

అనంతరం కేక్ కట్‌చేసి వేడుకల్లో వై.వి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూలో మెక్కలు నాటే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తూ వర్సిటీలో మెక్కను నాటారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.శేషా రెడ్డి , ఎమ్మెల్సీ వదురు కళ్యాణి, కుంభ రవిబాబు, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య టి.శోభశ్రీ,అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, ఏయూ ఎస్సీ,ఎస్టీ బిసి-సి ఆచార్యుల సంఘం అధ్యక్షుడు ఆచార్య పి.అర్జున్, పంచకర్ల రమేష్ బాబు, జాన్ వెస్లీ, తైనాల విజయ్ కుమార్, శోభ స్వాతి రాణి, ఏయూ ఆచార్యులు, పరిశోధకులు,ఉద్యోగులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖలో ఇంకేం మిగిలింది?

పెట్టడంతో ప్రకృతి ప్రేమికుల నుంచి తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే బీచ్‌ల వద్ద పార్కింగ్ ఫీజు కింద ద్విచక్రవాహనాలకు రూ.10, కార్లకు రూ.30, బస్సులకు రూ.50 వసూలు చేస్తున్నారు. ఇప్పుడేమో బీచ్‌లోకి వెళ్లాలంటే ఎంట్రీ ఫీజు. తీరం అందాలు ఆస్వాదించడానికి ప్రభుత్వమే అధునాతన హంగులతో బీచ్‌లను అభివృద్ధి చేసి పర్యాటకులను, నగరవాసులను ఆకట్టుకోవాల్సింది పోయి.. ఎంట్రీ ఫీజులు పెట్టి పర్యాటకుల నడ్డి విరుస్తున్నారు. ప్రభుత్వం ఎంట్రీ టికెట్లపై వెంటనే పునరాలోచన చేయాలి" అని గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

## మలేరియా జ్వరంతో బాధపడుతున్న పెరుమాల్ల అప్పలస్వామిని పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి విజయభాను న్యూస్, గుమ్మకోట ఫంచాయతీ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాల్ల అప్పలస్వామి, మలే రియా తో బాదపడుతు విజయనగరం, మహా రాజా హాస్పిటల్లో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించిన తెలుగు దేశం పార్టీ నాయ కులు, వివరాల్లోకి వెళితే అప్పలస్వామి జ్వరంతో బాధపడుతున్న కారణంగా వారి కుటుంబ సభ్యులు ద్వారా విజయనగరం మహారాజా హాస్పిటల్లో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకొని గుమ్మకోట, మాజీ ఎంపీటీసీ కొర్రకొండమ్మ,పంచాలి సన్నిబాబు, బురదగెడ్డ మహేష్,దన్నాన తిరుపతి రావు,భీంపోలు,శివ పరామర్శించారు.

అప్పల స్వామి కుటుంబ సభ్యులకు దైర్యంచెప్పారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు,

## వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



పరవాడ, విజయభాను న్యూస్ : పరవాడ వ్యవసాయ అధికారి వారి కార్యాలయంలో పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు అధ్యక్షతన రైతు దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిది గాపాల్గొన్న మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కోన రామారావు మాట్లాడుతూ... రైతు బాంధవుడైన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా జూలై 8 వ తేదీని రైతు దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి స్తోందని, ఈ సందర్భంగా పరవాడ మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు మాట్లాడుతూ... రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో శ్రేయోదాయక కార్యక్రమాలు నిర్వహిస్తుం దని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ - ఎం.ఎన్.మూర్తి, వ్యవసాయ సహాయకులు గౌతమి, రైతులు సిరిపురపు అప్పలనాయుడు, గెద్దం రమణ, చిరికి అప్పారావు, పైల మురళి, చుక్క శివ కుమార్, సిరిపురపు రాజేష్, చిరికి అప్పలనాయుడు, పైల ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐడిబిపి లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఓక్రిడ్జ్ విద్యార్థులు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ ఐబిడిపి లో తమ విద్యా ర్థులు అత్యుత్తమ ఫలి తాలు సాధించి నాట్లు, ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ పాఠశాల డైరెక్టర్ అమిత్ జైన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీతన్ .బి,అశ్రిత .పి,,వర్షిత్. బిఅత్యుత్తమ ర్యాంకులు సాధించి వివిధ దేశాలలో ఉత్తమ విశ్వ విద్యా లయాలలో ఉన్నత విద్య నుఅభ్య సించుటకు సన్నద్ధం అవు తున్నారనీ చెప్పారు. అంతేకాకుండా శ్రీతన్.బి 41/145 పాయింట్లు ను సాధించి ఉత్తమ టాపర్ గా నిలిచినట్లు చెప్పారు. శ్రీతన్ క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్ నందు ర్యాంక్ పొందిన యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్ యుఎస్ఏ నందు సెలక్ట్ అయినట్లు తెలిపారు. అశ్రిత.పి గ్లోబల్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో బ్యాచులర్ విద్యకు ఆస్ట్రేలియా వెళ్ళనున్నట్లు అన్నారు.వర్షిత్.బి యూనివర్సిటీ ఆఫ్ మాంచెస్టర్ యు.కె వెళ్ళనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ స్కోర్ సాధించి ప్రపంచ శ్రేణి విశ్వ విద్యాలయాలకు వెలుతుంటే గర్వంగా ఉందనీ అన్నారు. ప్రిన్సిపాల్ శైలా భమిడిపాటి మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు పొందినందుకు అమితానందం కలుగుతుందని తెలిపారు.

## గీతం యూనివర్సిటీ తో అవంతి ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం



భీమునిపట్నం : విజయ భాను న్యూస్ తగరపువలస లో ఉన్న అవంతి ఇంజనీరింగ్ కళాశాల న్యూ ఢిల్లీ గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఒప్పందం చేసు కున్నట్లు అవంతి ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మురలీకృష్ణ తెలిపారు. ఈ మేరకు గీతం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.గుణశేఖర్ తో మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ తీసు కున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దీనివలన విద్యార్థులుకు రీసెర్చ్ డెవలప్మెంట్ టెక్నాలజీ స్కిల్స్ పై నైపుణ్యం సాధించేందుకు ఉపయోగపడుతుందనీ చెప్పారు.దానివలన విద్యార్థులలో కొత్త ఆలోచనలతో సృజనాత్మక కలుగుతుందనీ అన్నారు.దీనితో అవంతి కళాశాల యాజమాన్యం తో పాటు అద్యాపకులు బృందం హర్షం వ్యక్తంచేశారనీ తెలిపారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్ ఆకుల చంద్రశేఖర్,అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## బాలమేళా కు ఆహ్వానం

రాజాం (విజయభాను న్యూస్) : గత 2 సంవత్సరాలుగా రాజాం పట్టణంలో బాలసంస్కార కేంద్రాలు (ప్రతి ఆదివారం), అబ్యాసిక (ప్రతిరోజూ) నిర్వహిస్తూ పేద పిల్లలకు, ప్రభుత్వ పాటశాలలో చదువుతున్న పిల్లలకు ఉచితంగా విలువలతో కూడిన విద్యను అందిస్తున్న కేంద్రాల ద్వితీయ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించనున్నట్లు ఖండ సేవా ప్రముఖ్ శెట్టి శ్రీనివాసరావు వెల్లడించారు. ఈకేంద్రాల్లో పిల్లలకు విద్యతో బాటుగా సూర్య నమస్కారాలు, యోగా, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, భగవద్గీత, శ్లోకాలు, పద్యాలు, నీతి కథలు, రామాయణం, మహా భారతం మొదలగునవి కూడా నేర్పిస్తున్నామని వెల్లడించారు. ఈ కేంద్రాలు ప్రారంభించి 2 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బాలలతో మేళా రాజాం పట్టణంలో పుత్సల వీధిలో శ్రీ వాసవి కళ్యాణ మంటపంలో ఉదయం 8.30 గంటలకు ప్రారంభిస్తున్నామని శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్య్రమానికి ముఖ్య అతిధిగా గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ నిర్వాహకులు పిన్నమనేని శ్రీనివాస రావు, ఆర్ఎస్ఎస్ విభాగ సంచాలకులు డీవీవీ కృష్ణంరాజు, రాజాంకుచెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త పొట్టా సత్యన్నా రాయణ గుప్తా తదితరులు పాల్గొంటారని వివరించారు. పట్టణవాసులు హాజరుకావాలని అన్నారు.

## పాత్రలు పంపిణీ




భీమునిపట్నం : విజయభాను న్యూస్ : జనసేనపార్టీ అనకా పల్లి నియోజకవర్గ ఇంఛార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కర్ రావు డిసిఆర్ సేవారధం ద్వారా ఫంక్షన్ లో మిగిలిన భోజనం తీసుకుని వెళ్లడానికి రూ. 20,000 గల పాత్రలు ఏర్పాటు చేసినట్లు వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వెంపాడ శ్రీనివాస్ రెడ్డి,బిఎన్ డబ్ల్యు సభ్యులు కైతపల్లి శ్రీనివాసరావు లు చెప్పారు. తగరపువలస వివిఎస్ ఆర్ కలెక్షన్ దగ్గర ఉన్న బిఎన్ డబ్ల్యు ఫుడ్ బ్యాంకు ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఇక్కడ పేదవారు వచ్చి ఆహారం తీసుకుని వెళ్ళడం ఆనందంగా ఉందనీ అన్నారు. అయితే ఇంకా మిగిలిన ఆహారం తీసుకుని ఇంకా కొందరికి తీసుకుని వెళ్ళడానికి పాత్రలు లేకపోవడంతో పరుచూరి భాస్కరరావు ఈ విషయం తెలుసుకుని ఆయన స్వంత నిధులుతో పాత్రలు ఏర్పాటు చేసినందుకు వెంపాడ వెల్ఫేర్ సొసైటీ బిఎన్ డబ్ల్యు తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## గెలుపే ధ్యేయంగా పని చేయాలి

**టీడీపీ శ్రేణులకు భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు పిలుపు**

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతీ టి డి పి నాయకులు, కార్యకర్తలు అడుగులు వేయాలని భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర కోరాడ రాజబాబు అన్నారు.శనివారం సాయంత్రం స్థానిక టి డి పి కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు అధ్యక్షతన యూనిట్ ఇంచార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కోరాడ రాజబాబు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు జరిగినా అన్ని విధాలుగా మనం ముందు జాగ్రత్తతో ఉండాలని కోరారు. ప్రతీ బూత్ స్థాయిలో ఓటర్ల లిస్టును పరిశీలన చేసి గతంలో ఉన్న ఓటర్లు పేర్లు ఉన్నాయో లేవో పరిశీలన చేయాలని అన్నారు. కొత్త ఓటర్లు ఎవరివైనా నమోదు చేయవలసి ఉంటే ప్రతీ కార్యకర్త బాధ్యతతో దగ్గర ఉండి నమోదు చేసే విధంగా అడుగులు వేయాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ 2024 లో జరుగు ఎన్నికలు ప్రతీ ఆంధ్రుడుకి చాలెంజ్ విషయమని అన్నారు. మన భవిష్యత్తుకు పునాది అని అన్నారు. ఓటర్ల లిస్టును పరిశీలించి తొలగించిన ఓటర్లను నమోదు చేయడం, వేరే బూత్ కి మారిన ఓటర్లను గుర్తించడం చేయాలని అన్నారు. ఈ ఆరు నెలలు యుద్ధ ప్రాతిపదికన మనం కలసికట్టుగా పనిచేయాలని, టి డి పి ఘన విజయం సాధించేటంతవరకు అందరం కలసి కృషి చేద్దామని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, వియ్యపు పోతురాజు, వాసుపల్లి వంశీ, దౌలపల్లి హరీష్, తదితరులు పాల్గొన్నారు

## ఉచిత యోగా తరగతులు

రాజాం (విజయభాను న్యూస్) : వికాస తరంగిణి రాజాం శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ తరగతులు ఈనెల 10 నుంచి తేదీ 19 వరకు ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి 6:30 గంటలు వరకు తెలగా వీధిలో గల విద్యానికేతన్ హై స్కూల్ నందు నిర్వహించబడునని వికాస తరంగిణి సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరీ టిటివి రమణమూర్తి , రాజాం శాఖ ముఖ్య సమన్వయకర్త అమనాన నీలకంఠంలు శనివారం తెలిపారు. ఈ శిబిరంలో సూర్య నమస్కారములు, నిల్చోని వేసే ఆసనాలు, కూర్చోని వేసే ఆసనాలు, వెల్లికిలా పడుకునే వేసే ఆసనాలు, బోర్లా పడుకునే ఆసనాలు మరియు ప్రాణాయామాలు, ధ్యానం నేర్పించబడును. ఆరోగ్యకరమైన జీవన విధానానికి, దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం పొందడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడును. కాబట్టి ఈ శిక్షణా తరగతులను అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## వృద్ధులకు చీరలు పంపిణీ



గాజువాక (విజయభాను న్యూస్) : పెద గంట్యాడ జంక్షన్ వద్ద శనివారం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాసరెడ్డి సౌజ న్యంతో వందమంది వృద్ధులకు ఎమ్మెల్యే చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు




రాజాంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పిస్తున్న ఎమ్ఎల్ఏ కంబాల జోగులు

రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణంలో వైఎస్ఆర్ సీపీ కార్యాలయం వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాలు శనివారం రాజాం ఎమ్ ఎల్ ఏ కంబాల జోగులు నిర్వహించారు. కేక్ కట్ చేసి పలువరికి పంచిపెట్టారు. మాధవబజార్ ఎదురుగా ప్రధాన రహదారిపై ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పిం చారు. రాజాం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులుకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

ఈ కార్య క్రమంలో వైఎస్ఆర్ సీపీ కన్వీనర్లు పాలవలస శ్రీనివాసరావు, పొట్నూరు లక్ష్మణరావు, లావేటి రాజగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుల వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో 35వ వార్డు అధ్యక్షులు అలుపన కనకారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు లో విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు, గౌరవనీయులైన. వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు అలుపన కనకారెడ్డి ఆధ్వ ర్యంలో మహానేత దివంగత నేత డాక్టర్, వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను వార్డులో ఘనంగా నిర్వహించినారు, ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేయడం జరిగినది.

అనంతరం భారీ కేక్ కట్ చేయడం, తదుపరి పేద మహిళ వృద్ధులకు 300 మందికి పనస పండ్లు మరియు పైనాపిల్ పండు గౌరవ, ఎమ్మెల్యే, వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగినది ఎమ్మెల్యే ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి, కీర్తి శేషులు, డాక్టర్,వైయస్ రాజశేఖర్ రెడ్డి కి భారతరత్న ఇవ్వాలని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి, వార్డు సచివాలయం (204) కన్వీనర్ ,ఆదివిష్ణురెడ్డి, (207) కన్వీనర్, గండిబోయిన మూర్తి, (205) కన్వీనర్ సిమ్మ పుష్ప,(209) కన్వీనర్, రంగాల రవికుమార్, వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు, కే గంగాధర్, రాంబాబు, గండి బోయిన రమణ, మహమ్మద్ అలీ, తర్లాడ శివ, మల్ల మనోహర్, వినోద్, సిహెచ్ లక్ష్మణ్, నగేష్, పిట్ట శ్రీనివాస్ రెడ్డి, అలుపన సంతోష్ కుమార్, బత్తుల రాము, రమణమ్మ, కనకమ్మ,అభిదా, కనకమహాలక్ష్మి, తులసి, తదితరులు పాల్గొన్నారు.



**27వ వార్డ్ దొండపర్తి రామాలయం జంక్షన్ లో వార్డ్ ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం**

# విజయభాను సంపాదకీయం

## అంతర్ధానమవుతున్న మాతృభాషలు

మనిషి తన తల్లికి ఎంత దగ్గరగా ఉంటాడో మాతృభాషకు కూడా అంత దగ్గరగా ఉంటాడు. పిల్లవాడు, తన భాషా సామర్థ్యాన్ని తల్లి నుండి నేర్చుకుంటాడు. ఏ తల్లీ కూడా అప్పుడే పుట్టిన పిల్లాడికి ఎలాంటి వ్యాకరణ నిబంధనల్ని బోధించదు. అయినా, తన తల్లి పెదాల కదలికలు, ఆమె అభినయాలను గమనించడం ద్వారా, ఆమె మాటల ధ్వని, ఆ మాటల కూర్పును గ్రహించడం ద్వారా ఆ పిల్లాడు అంత సంక్లిష్టమైన నిబంధనల్ని వంటబట్టించుకుంటాడు. పిల్లలు భాషలను పాఠశాలలో నేర్చుకుంటారనే ఒక విస్తృతమైన తప్పుడు అభిప్రాయం ఉంది. అది మాతృభాషేతర భాషల విషయంలో వాస్తవం కావచ్చు. ద్వితీయ, తృతీయ లేక ఇతర భాషల్ని వ్యాకరణం, అనువాదం ద్వారా నేర్చుకోవాల్సి ఉంటుంది. కానీ పిల్లవాడు మూడు సంవత్సరాల వయసొచ్చే సమయానికి మాతృభాష లోని దాదాపు అన్ని సంక్లిష్టతలను నేర్చుకోవడానికి అనుగుణంగా మెదడు నిర్మితమై ఉంటుంది. లేఖనం (రాత) అనేది వేరే అంశం. కొన్ని లక్షల సంవత్సరాల మానవ జాతి చరిత్రలో, లేఖనం అనేది ఏడు వేల సంవత్సరాల క్రితమే వ్యక్తీకరణకు, సమాచారాన్ని అందించే, జ్ఞాపకాలను నిల్వ చేసే సాధనంగా మారింది. భాష అంటే ప్రాథమికంగా మాట్లాడటం. లేఖనం ద్వారా తరాల మధ్య సుదీర్ఘ కాలంపాటు భాషాపరమైన సంబంధ బాంధవ్యాలకు అవకాశం ఇవ్వడం భాషకుండే అదనపు లక్షణం.

నా బాల్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మాతృభాష కాని ఇతర అనేక భాషలను వారాంతపు సంతల్లో జన సమూహాలు మాట్లాడడం స్వయంగా విన్నాను. అప్పట్లో రేడియో అనేది మా గ్రామంలో ఓ కొత్త యంత్ర పరికరం. ఇంట్లోకి కొత్త రేడియో సెట్ రావడంతో నేను ఎంతో ఆసక్తిగా స్టేషన్లను కదిలిస్తుండేవాడ్ని. వారాంతపు సంతల్లో వినని అనేక భాషల్ని రేడియోలో విన్నాను. దీంతో అసలు ఈ ప్రపంచంలో ఇంకా ఎన్ని భాషలు ఉన్నాయో తెలుసుకోవాలనే ఆసక్తి నాలో పెరిగింది.

1970లో ఒక విశ్వవిద్యాలయం విద్యార్థిగా భారతీయ భాషలపై జనగణనకు సంబంధించిన చిన్న పుస్తకాన్ని చూశాను. దానిలో 109 భాషల జాబితా ఉంది. ఆ జాబితాలో చివరన "అన్ని ఇతర భాషలు" అని ఉంది. అంటే 108 భాషల కన్నా ఎక్కువ భాషలు ఉన్నాయనే దానికి ఇదొక సూచిక. ఇంతకన్నా ముందుగా జనాభా లెక్కల్లో మరికొన్ని వివరాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో యూనివర్సిటీ లైబ్రరీలో 1961 జనాభా గణాంకాల కోసం వెతికాను. ఆ గణాంకాలలో నేను దిమ్మతిరిగే విషయాలను గమనించాను. ఆ జాబితాలో 1652 భాషల్ని తమ మాతృభాషగా భారతీయులు పేర్కొన్నారు. పైన ఉదాహరించిన భాషల గణాంకాలకు సంబంధించి రెండు రకాల సంఖ్యల్ని పోల్చితే 10 సంవత్సరాల కాలంలో (అంటే 1961–1971 మధ్య కాలంలో) భారతదేశం మొత్తం 1544 భాషల్ని కోల్పోయింది.

భాషా గణనను మామూలు అంక గణితం ద్వారా విభజించలేం. దానికి శిక్షణ పొందిన భాషా పండితుల పరిశీలన అవసరం ఉంటుంది. అందువలన భారతీయ జనగణన రిజిస్ట్రార్ దగ్గర పని చేస్తున్న భాషా పండితులు, విద్యావిషయక నిష్ణాతుల సాహిత్యంలో నమోదుచేయబడిన మాతృభాషల పేర్లు (జనాభా లెక్కల సమయంలో ప్రజలు చెప్పినవి) ఏమైనా ఉన్నాయేమోనని అందుబాటులో ఉన్న గ్రంథాలయాలలో అధ్యయనం చేయాల్సి ఉంటుంది. దీనికి ఖచ్చితంగా సమయం తీసుకుంటుంది. అందువల్ల సాధారణంగా భాషకు సంబంధించిన గణాంకాలను చివరగా ప్రకటిస్తారు.

1971 భాషా గణనకు, భాషా గణాంకాల ప్రకటన మధ్య కాలంలో బంగ్లాదేశ్ యుద్ధం జరిగింది. తరువాత కాలంలో బంగ్లాదేశ్‌గా మారిన తూర్పు పాకిస్తాన్, పశ్చిమ పాకిస్తాన్ నుండి భాషా సమస్య పైనే విభజనను కోరింది. భారత ప్రభుత్వం భాషా వైవిధ్యం గురించి ఆందోళన చెంది, భాషల సంఖ్యను తగ్గించే మార్గాలను వెతికే నిర్ణయం చేసి వున్నట్లైతే, అది సహజమేనని భావించాలి. అందుకుగాను ప్రభుత్వం "పది వేల (భాషను మాట్లాడే వారి సంఖ్య) సంఖ్య" పరిమితిని విధించింది. ఈ సంఖ్యా పరిమితికి ఎలాంటి శాస్త్రీయమైన పునాది లేదు. ఒక భాషను భాషగా పరిగణించాలంటే ఆ భాషను మాట్లాడేవారు కేవలం ఇద్దరుంటే చాలు. 1970 ప్రాంతంలో 1544 "మాతృభాషలు" ఆకస్మికంగా మౌనం వహించాయా? కచ్చితంగా కాదు. అవి కొద్ది జనాభా ఉన్న భౌగోళిక ప్రాంతాల్లో కొనసాగాయి.

ప్రభుత్వం కృత్రిమంగా విధించిన సీలింగ్ కారణంగా వాస్తవానికి ఎన్ని భాషలు అంతర్ధానయ్యాయో తెలుసుకోవాలంటే 1971 జనగణనను 2011 జనగణనతో పోల్చి చూడాలి. ప్రజలు తమ మాతృభాషగా పేర్కొన్న భాషల్ని లెక్కించడానికి అదే జనగణన పద్ధతిని అనుసరించగా భారతదేశంలో ప్రజలు 1369 భాషలను మాట్లాడుతున్నట్లు 2011 జనగణన నిర్ధారించింది. రెండు సంఖ్యలను పోల్చి చూడడం ద్వారా 1961 నుండి 2011 వరకు...అంటే 50 సంవత్సరాల్లో (1,652–1,369=283) 283 భాషలు అంతరించి పోయ్యాయనే నిర్ధారణకు ఎవరైనా రావచ్చు. అంటే సంవత్సరానికి సగటున నాలుగు లేక ఐదు భాషలు లేదా ప్రతీ రెండు లేక మూడు నెలలకొక భాష అంతరించినట్టు అర్థం చేసుకోవాలి.

# ఢిల్లీలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



న్యూ ఢిల్లీ (విజయభాను న్యూస్) : మహానేత స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా విశాఖపట్నం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివ గణేష్ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ విశాఖ 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, జేసిఎస్ మండల ఇన్చార్జి నీలి రవి, నగర కార్యదర్శి అంబటి శైలేష్, సీనియర్ నాయకులు రాజం రాజు పాల్గొని ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన మరువలేని సేవలను కొనియాడారు.

# అహ్మదాబాద్ లో వైఎస్ఆర్ కు మేయర్ నివాళి

### మేయర్ల సదస్సులో వైఎస్ సేవలు కొనియాడిన విశాఖ మేయర్ గొలగాని



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాలు శనివారం వాడవాడలా ఘనంగా జరిగాయి. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరుగుతున్న జాతీయ, అంతర్జాతీయ మేయర్ల సదస్సులోనూ వైఎస్ సేవలు మరువలేనివని పలు దేశాల మేయర్లు కొనియాడడం గమనార్హం. జీ20, అర్బన్–20 సమావేశాల్లో భాగంగా విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఈ సదస్సుకు హాజరైన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో వైఎస్ జయంతి వేడుకల్ని అహ్మదాబాద్ లో మన మేయర్ ఆధ్వర్యంలోనూ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి తిరుపతి మేయర్ శిరీష సహా భూటాన్, జపాన్ మేయర్లు కూడా ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ మరణాంతర పరిణామాల్ని ఈ సందర్భంగా అక్కడి వారంతా గుర్తు చేసుకున్నారు. సీఎంగా వైఎస్ తో తమకున్న జ్ఞాపకాల్ని అందరికీ తెలియజేసి పదిలపర్చుకున్నారు.

# మరపురాని మహానేత వైయస్సార్

### సెజ్ కాలని దిబ్బపాలెంలో మహానేత వై.యస్ ఆర్ విగ్రహ ఆవిష్కరణ

### – టీటీడీ చైర్మన్ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్): సంక్షేమ పథకాల సృష్టికర్త, మరపురాని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్, టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి సందర్భంగా అచ్యుతాపురం సెజ్ కాలనీ దిబ్బపాలెంలో నియోజకవర్గం శాసనసభ్యుడు యు.వి రమణ మూర్తిరాజు (కన్నబాబు) ఆధ్వర్యంలో మహానేత వైయస్సార్ విగ్రహాన్ని టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ , అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, యలమంచిలి ఎన్నికల పరిశీలకులు.రొంగలి జగన్నాథం, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ( తేజ), పార్టీ శ్రేణులతో కలిసి విగ్రహాన్నీ ఆవిష్కరించి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం శాంతిక పోతాలు (పావురాలు) ఎగురవేశారు. అనంతరం కేక్ కటింగ్ కూడా చేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలో నాలుగు మండల ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్తర పరిధిలో ఘనంగా వై.యస్.ఆర్ జయంతి వేడుకలు





కంచరపాలెం (విజయభాను న్యూస్) : దివంగత ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ముఖ్యఅతిథిగా హాజరై పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు.

**26వ వార్డులో....**

అక్కయ్యపాలెంలో మెయిన్ రోడ్ లో యం.సునీల్ ఆధ్వర్యంలో స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జరిగిన పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.

**42వ వార్డులో....**

రైల్వే న్యూ కోలని, బజార్ లైన్ శివాలయం వద్ద 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి,శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

**55వ వార్డులో...**

ధర్మానగర్ స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కార్పొరేటర్ కె.వి.యన్ శశికళ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

**49వ వార్డులో....**

పి.ఆర్.గార్డెన్స్ వానప్రస్థ వృధాశ్రమంలో కేక్ కటింగ్,వృద్ధులకు అన్నసమారాదన మరియు చీరలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్,కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి,ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావు, కంటిపాము కామేశ్వరి,వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ,కో–ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి బాబా,మాజీ కార్పొరేటర్లు బులుసు జగదీశ్, వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మీ, కె.పిరత్నాకర్,దుప్పలపూడి శ్రీనివాసరావు, డైరెక్టర్లు పైడి శ్రీను, ప్రసాద్, వేంకటలక్ష్మీ, ఐ.రవికుమార్, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,

సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# సింహాద్రి నాదునికి వైభవంగా నిత్యకల్యాణం ఘనంగా గరుడ సేవ





సింహాచలం, (విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం నాడు శ్రీ సింహాద్రి నాధుని నిత్య కల్యాణం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా సింహాద్రి నాథుడు శ్రీదేవి భూదేవి అమ్మవార్లు ను అత్యంత సర్వాంగ సుందరంగా అలంకరించి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరిపించారు, తదుపరి స్వామివారి ఆర్జిత సేవలలో అత్యంత కీలకమైన గరుడ సేవను ఘనంగా జరిపించారు. వేద మంత్రోచ్చారణల నడుమ మృదుమధుర మంగళవాయిద్యాల నడుమ సాగిన సేవల్లో భక్తులు పాల్గొని స్వామి వారి సేవలో తరించారు

# కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



పూర్ణ మార్కెట్ (విజయభాను న్యూస్): శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, 39వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో శనివారం 39వ వార్డు, లక్ష్మి టాకీస్ జంక్షన్ లో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వేస్లీ, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, ముస్లిం షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ సాబీర్ బేగం, చేతులుమీదుగా స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి పూలుమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జన్మదినోత్సవ కేక్ ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు చీరలు, పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు తిత్తి కృష్ణ, సలీం, విజయ్, సీమెన్ శ్రీను, రమణమ్మ, మాధురి, బాబ్జి, ఆది, కమల్, సతీష్, మామా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి

గాజువాక (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 87 వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం జంక్షన్లో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. దేవన్ రెడ్డి మాట్లాడుతూ 2004 లో ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజల హృదయాల్లో నిలిచే విధంగా అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాల్లో దేవుడిగా నిలిచిన మహానుభావుడు వై ఎస్ ఆర్ అని అన్నారు. అలాగే ప్రతిపక్ష నాయకుడుగా ఉండి రంగారెడ్డి జిల్లా నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేసి పాదయాత్రలో ఎస్సీ ఎస్టీ బీసీలు ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఒక సారి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలని ప్రజలు కోరుతూ ముఖ్యమంత్రిగా అయిన వెంటనే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు,డ్వాక్రా రుణమాఫీలు మాఫీ చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గుండెల్లో నిలిచిన మహానేత వై ఎస్ ఆర్ అని, అలాగే ఆరోగ్యశ్రీ 108 104 ప్రవేశపెట్టిన ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలు ప్రాణాలు కాపాడిన మహనీయుడు అని అన్నారు. స్టీల్ ప్లాంట్ నిర్వాహస్తులకు పర్మినెంట్ ఉద్యోగాలు కాంట్రాక్టు ఉద్యోగాలలో 50% రిజర్వేషన్ తెచ్చి నిర్వాసిత గుండెల్లో నిలిచారని అన్నారు. రాష్ట్రంలో ఐదు కోట్ల ప్రజలకు వైయస్ రాజశేఖర్ పెట్టిన సంక్షేమ పథకాలను కంటిన్యూ చేస్తూ రాజశేఖర్ రెడ్డి తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి తగ్గ కొడుకుగా రాజశేఖర్



రెడ్డి పేరు నిలబెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో 87 వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కోమటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు,ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, చిత్రడా రమణ, మార్పు శేషు, ఎస్ పాపారావు, వడ్లపూడి ఈశ్వర్ రావు, ప్రగడ శంకర్రావు, దాసరి అప్పుడు, పూడి ఆనంద్, ఈశ్వరరావు, కోమటి రమాదేవి, ప్రగడ గోవిందరాజులు, గాలి రవణమ్మ, గాలి రాజు, ప్రగడ రాము, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్టీ కమిషన్ చైర్మన్ డివిజి శంకరరావుని సత్కరించిన ఉప ముఖ్యమంత్రి

సాలూరు, విజయభాను న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎస్టి కమిషన్ చైర్మన్ గా పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గం, సాలూరు మండలం, పాలికికల వలస గిరిజన గ్రామంలో జన్మించిన దాడి చిలుక వీర గౌరీ శంకరరావు ని రాష్ట్ర ఎస్ టి కమిషన్ చైర్మన్ గా నియమించారు. ఆయన సొంత నియోజకవర్గం సాలూరు రాగ ఆయన్ని ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు పీడిక రాజన్న దొర ఘనంగా సత్కరించారు. డాక్టరు డి వి జి శంకర్రావు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమయంలో పార్వతీపురం పార్లమెంటరీ సభ్యులుగా ఈయన వృత్తి రీత్యా డాక్టరు గా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. ఈయనకు ఎస్టీ కమిషన్ చైర్మన్ గా వచ్చినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పీడిక రాజన్న దొర సాలూరు మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్లు రాపాక మాధవరావు,గిరి రఘు, గోర్లే వెంకటరమణ, పప్పల లక్ష్మణరావు, ఏఎంసి చైర్ పర్సన్ దండి అనంత కుమారి, ఏఎంసి వైస్ చైర్మన్ బంకురి శ్రీనివాసరావు, సాలూరు మండల వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ కుమార్, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు జర్జాపు సూరిబాబు, కర్రి అప్పలస్వామి, పిరిడి రామకృష్ణ, డోల బాబ్జి, దండి శ్రీనివాసరావు, తదితరులు



పాల్గొన్నారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ గా డివిజి శంకర్రావు నీ రాష్ట్ర ప్రభుత్వం నియమించు నందుకు గాను సాలూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు అందరూ ఆయన్ని అభినందిస్తున్నారు.

# అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి



సాలూరు విజయభాను న్యూస్ : సాలూరు ఏఎంసీ కార్యాలయంలో రైతులకు ఉపయోగపడే అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు పీడిక రాజన్న దొర. మరియు ఎస్టి కమిషన్ చైర్మన్ డి వి జి శంకరరావు, ఏఎంసి చైర్ పర్సన్ దండి అనంత కుమారి, మున్సిపల్ చైర్ పర్సన్ ఈశ్వరమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, సాలూరు మండల పరిషత్ వైస్ చైర్మన్ రెడ్డి రెడ్డి సురేష్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ బంకురి శ్రీనివాసరావు, పాచిపెంట మండలం నాయకులు డోల బాబ్జి, వైయస్సార్ పార్టీ నాయకులు జర్జాపు సూరిబాబు, కౌన్సిలర్లు రఘు, మాధవరావు, లక్ష్మణరావు, వెంకటరమణ, వైయస్సార్ పార్టీ నాయకులు దండి శ్రీనివాసరావు, కర్రి అప్పలస్వామి, పిరిడి రామకృష్ణ, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పంచ్ ప్రభాకర్ పై కేసు నమోదు చేయాలి

## అరెస్టు చేసే వరకూ పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, విజయభాను న్యూస్ : సోషల్ మీడియా వేదికగా దళితులను కించపరుస్తూ రిజర్వేషన్లు ఎందుకంటూ హీనంగా మాట్లాడిన పంచ్ ప్రభాకర్ అనే వ్యక్తిని అరెస్టు చేసే వరకు పోరాడుతామని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి అతన్ని విదేశాల నుంచి రప్పించి జైల్లో పెట్టాలని కోరారు. ఈ మేరకు శనివారం అభీద్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పంచ్ ప్రభాకర్ పంచెలూడతీసి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. విదేశాల్లో కాకుండా స్వదేశానికి వచ్చి తన నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు చిట్ల చలపతిరావు, విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం అప్పలరాజు, రేబాక మధుబాబు, మాల మహానాడు నాయకులు గాతాడ సహదేవుడు, దళిత సంఘాల నాయకుడు



యాదగిరి దాసు, అభీద్ సెంటర్లోని పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# డి.కోటపర్తి పాఠశాల పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసిన ఏబిసిడి స్వచ్ఛందంగా సేవా సంస్థ







అనంతగిరి విజయభాను న్యూస్ : ఎన్ ఆర్ పురం గ్రామపంచాయతీ పరిధి గల డి.కోటపర్తి గ్రామం లో గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల నందు "ఏబిసిడి" ఆర్గనైజేషన్ వారు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, భోజనం ప్లేట్లు, పుస్తకాలు ఆర్టికల్స్ పంచడం జరిగింది .ఈ కార్యక్రమానికి గౌరవ మాజీ సర్పంచ్ రవి, వైస్ సర్పంచ్ రమణ , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్ మరియు పాఠశాల తల్లి తండ్రుల కమిటీ వారు హాజరవ్వటం జరిగినది,

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టింగులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## వీర మహిళ కడలి ఈశ్వరి



కాకినాడ రూరల్, విజయభాను న్యూస్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టింగులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వీర మహిళ కడలి ఈశ్వరి శనివారం సర్పవరం పోలీస్ స్టేషన్ ఎస్సై కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను సహేతుకమైన విమర్శలు చేసినప్పుడల్లా వాటికి సమాధానం చెప్పలేని వైసిపి నాయకులు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం పరిపాటి అయిపోయింది అన్నారు. తాజాగా మరొకసారి పవన్ కళ్యాణ్ కుటుంబంలోని స్త్రీలను టార్గెట్ చేస్తూ దుర్భాషలు మాట్లాడడం జరుగుతుందని ముఖ్యంగా వర్ర రవీంద్ర రెడ్డి సోషల్ మీడియా వేదికంగా చేసిన పోస్టింగులు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని, వర్రా రవీందర్ రెడ్డి పై తక్షణమే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా సర్పవరం,ఇంద్రపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై పోలీసులు చర్యలు తీసుకోకపోతే జనసేన పార్టీ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడం జరుగుతుందన్నారు..

ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, పాల్గొన్నారు.

# బీసీ విభాగం అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు



అక్కయ్యపాలెం, విజయభాను న్యూస్ : జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 29 వ వార్డ జిల్లా పరిషత్ ఏరియా లో సెయింట్ జోసెఫ్ ఓల్డేజీ హోమ్ లో వృద్దులకు రొట్టెలు, పండ్లు, ఫలహారాలు పంపిణి కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా బొల్లవరపు జాన్ వెస్లీ మరియు జోనల్ ఇంచార్జి తుల్లి చంద్రశేఖర్ విచ్చేసి వృద్దులకు పళ్ళు, ఫలహారాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా డా జాన్ వెస్లీ మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా సేవా కార్యక్రమాలు చేపడుతున్న మన్యాల శ్రీనివాస్ ని అభినందించారు, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయం గా పని చేసి ఫీజు రియింబర్స్మెంట్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్య ని అందించినటువంటి గొప్ప నాయకుడు అని అంతే కాకుండ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద ప్రజలందరికీ కార్పొరేట్ వైద్యం మరియు 108 ద్వారా మారుమూల ప్రాంతాల నుండి సులభతరంగా హాస్పిటల్ కు చేర్చే విధంగా ఆయన చేసిన సంస్కరణలు చరిత్ర లో నిలిచిపోతాయని అంతటి మహా నాయకుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు...ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు, మహానేత,దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంతటి మహానాయకుడు కాబట్టే చని పోయినప్పటికి ఇప్పటికి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని.., విద్యా,వైద్యం, వ్యవసాయం, ఒకటి అని కాదు ప్రతి రంగంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజకీయంగా తనదైన ముద్రని వేసు కున్నారని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి కలలు గన్న స్వరాజ్యం ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి సారాధ్యంలో ఆంధ్రప్రదేశ్ లో రామరాజ్యం వచ్చినందని అంతటి మహా నాయకుడి అడుగుజాడల్లో నడవడమే ఆయనకి మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమం లో 33 అధ్యక్షులు రంధి గోపి,జిల్లా మహేష్ బాబు ఫాన్స్ ప్రెసిడెంట్ బి సి హెచ్ అప్పారావు,33వ వార్డు బీసీ నాయకులు కనీతి బ్రహ్మం, పిల్లి శివ, కొలమచిలి శ్రీను,41 వ వార్డు మామిడి మోహన్,28వ వార్డు భవాని శంకర్,36వ వార్డు ప్రధాన శత్రువు,కలెక్టర్ ఆఫీస్ ఆటో స్టాండ్ సభ్యులు జెరాక్స్ రమణ, దుక్క ప్రసాద్, ఊటగెడ్డ శ్రీ కృష్ణ సేవా సంఘం యూత్ సభ్యులు పీతల చిన్న, కోన బాబురావు, పీతల బుల్లి, నాగభూషణం, అంగటిదిబ్బ యూత్ దుక్క జీవన్, పీతల వినయ్, రాజు, రామాజోగిపేట యూత్ ద్రావిడ్, కాకర రాజేష్, పీతల శ్రీను,కోన వీరుబాబు ,29 వా వార్డు సీనియర్ బీసీ నాయకులు బొండాడ వెంకటరావు, కిలాని వెంకటేష్, గండి అప్పలరాజు, అంగటి సురేష్, %జతీ% మూర్తి, డొప్ప సోదరా, రామిశెట్టి కిరణ్, బోర, అప్పలరెడ్డి,వాకాడ రాజు, వడ్డాది శివ, ఇల్లపు శ్రీను, మజ్జి అప్పలరాజు, మాణిక్యం శ్రీను,%ఖు% మహేష్, సెలూన్ రవి,రాకేష్, శేఖర్, రాము, సాయి సంతోష్, కొండబాబు, ఉమా మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి

అనంతగిరి, విజయభాను. న్యూస్ : అనంతగిరి మండలం

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ ఆదేశాలు మేరకు అనంతగిరి మండలం చిలకలగెడ్డ గ్రామ పంచాయతీలో లి" డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి" ఘనంగా నిర్వహించారు ."మహనీయుడు, సేవా తత్పరుడు, ప్రజల గుండెచప్పుడు ప్రజల ఆశాజ్యోతి,ప్రజల మనిషి అందరివాడు "మన మహానేత రాజన్న జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. స్థానిక చిలకలగెడ్డ ఎంపిటిసి

తడబారికి మితుల ఆధ్వర్యంలో ఆ మహానేత రాజన్న చేసిన సేవలు కొనియాడారు పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోచిలకల గెడ్డ సర్పంచ్ మజ్జి అప్పారావు, చిలకల గెడ్డ ఎంపిటిసి, తడబారికి మితుల, అరకు మార్కెట్ యార్డు డైరెక్టర్ కొర్రా సూర్య నారాయణ , మాజీ ఎంపిపి కందివలస రవణమ్మ మాజీ సర్పంచ్లు ఫోరం మండల అధ్యక్షులు రేగబోయిన స్వామి, మాజీ పిఏసియస్ చైర్మన్ గుజ్జెల మధుసూదన్, ఎన్.ఆర్.పురం మాజీ సర్పంచ్ పొట్టమ్మ వైసిపి సీనియర్ నాయకులు భీమవరపు గంగులు శెట్టి లక్ష్మణ్ సుంకర శ్రీను చేపల సన్యాసి రావు, పొలయ్య, పైడితల్లి వార్డు సభ్యులు:



టోకూరు గౌరమ్మ, రొంగలి లక్ష్మి వైసిపి కన్వీనర్లు కె.గంగరాజు కంది వలస కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ శిరగం రాజారావు యువకులు:పుల్లబోయిన రాము, ముట బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బందికి సేఫ్టీ వస్తువుల పంపిణీ



గాజువాక(విజయభాను న్యూస్) : మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా 65 వ వార్డు వైసీపీ కమిటీ ఆధ్వర్యంలో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన గాజువాక బీసీ రోడ్డు, కాకతీయ కూడలిలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వార్డులో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ వస్తువుల(రేడియం జాకెట్, గ్లౌజ్,మాస్క్)ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఆయన మరణానంతరం రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్ది నేడు ముఖ్యమంత్రిగా జగన్ రాష్ట్ర ప్రజల హృదాయాలను గెలుచుకున్నారని చెప్పారు. వైఎస్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రపంచ దేశాలు సైతం అభినందించాయని గుర్తు చేశారు.

2024లో కూడా ముఖ్యమంత్రిగా జగన్ మళ్లీ బాధ్యతలు తీసుకుంటారని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో..

లోకనాథం, మద్దాల అప్పారావు,పెద్దింటి మంగునాయుడు నాగిశెట్టి శ్రీనివాస్,ఇరోతి గణేష్,జత్తు లక్ష్మీ,రాంబాబు, ఎల్వి రమణ,జన సతీశ్,పెంద్ర రాజు, పుష్ప, వర్మ,పెంటయ్య రెడ్డి,అన్నాజీ, సుందరరావు, ఆర్మీ సతీశ్,అర్జున్,దేముడు శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు దీక్ష శిబిరాన్ని సందర్శించాలి

## జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు



అనకాపల్లి జిల్లా, కోట ఉరట్ల మండలం, అణుకు, విజయభాను న్యూస్ : నిరాహార దీక్ష శిబిరాన్ని అధికారులు తక్షణమే సందర్శించి తగు న్యాయం చేయాలని జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ఎం అప్పలరాజు రేబాక మధుబాబు కోరారు. జిల్లాలోని కోటవురట్ల మండలం లో గిరిజన గ్రామం అణుకు గ్రామస్తులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని వారు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేపర్లో విషయాన్ని చూసిన వెంటనే వచ్చి వారికి సంఘీభావం తెలుపామన్నారు. రోడ్డు సదుపాయం లేక రెండు నెలల క్రితం ఒక గిరిజన మహిళ డెలివరీ అనంతరం మరణించడం విచారకరమన్నారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు.

అవసరమైతే శిశువును శిశు గృహాలో జాయిన్ చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. వారితోపాటు డివిజన్ దళిత సంఘ నాయకులు చిట్ల చలపతి, నర్సీపట్నం నుండి యాదగిరి దాసు తదితరులు ఉన్నారు.

# వైసీపీ కి వణుకు పుటిస్తున తెలుగుదేశం మినీ మేనిఫెస్టో

## మాజీ మేయర్ & కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్



కాకినాడ, విజయభాను న్యూస్ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు 2024 ఎన్నికల సందర్భంగా ప్రకటిం చిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో ప్రచార సంద ర్భంగా మినీమ్యానిఫెస్టో ప్రచురించిన కరపత్రాలను స్థానిక 28 వ డివిజన్ నేలప్పన్ సెంటర్ సాయిబాబా గుడి వద్ద పూజలు చేయించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందజేస్తూ ప్రభుత్వం విధా నాలను ప్రజలకు వివరిస్తున్న సుంకర పావని తిరుమల కుమార్. ఈ సందర్భంగా సుంకర పావని మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలూ ముఖ్య మంత్రి జగన్ చేతిలో మోసపోయారని, వారందరికీ భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకే పూర్ టు రిచ్, అన్నదాత, ఇంటింటికీ సురక్షిత తాగునీటి కనెక్షన్, మహాశక్తి, యువగళం, బీసీలకు రక్షణ చట్టం ఈ ఆరు పథకాలను చంద్ర బాబు రూపొందించారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచితంగా ఏటా మూడు సిలిండర్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటివి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఇటీవల మహానాడులో విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టో కీ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని భవిష్యత్తులో మరిన్ని పథకాలు చంద్ర బాబు ప్రకటిస్తారని పావని పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర ప్రదేశ్ రావాలంటే చంద్ర బాబు ముఖ్య మంత్రి కావాలని రాబోయే ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ కీ ఓటు వేసి చంద్రబాబు నీ ముఖ్య మంత్రి గా గెలిపించండని సుంకర పావని పిలుపునిచ్చారు.

# వైయస్సార్ పార్టీ యువజన విభాగం అధ్యక్షునిగా కె.భాస్కరరావు నియమాకం



పరవాడ, విజయభాను న్యూస్ : పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ అన్నం రెడ్డి అదీప్ రాజ్ ఆదేశాల మేరకు పరవాడ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షునిగా...

పరవాడ మండలం ఈదులపాక బొనంగి శివారు బొద్దపువానిపాలెం కి చెందిన కంచిపాటి భాస్కరరావు ని నియమించడం జరిగింది...ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పత్రికా ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

## వైయస్సార్ జయంతి సందర్భంగా నిర్వహించిన

# వాలీబాల్ టోర్నీలో విజేతలకు బహుమతి ప్రధానం





అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి క్రీడారంగంలో అనంతగిరి మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొని వస్తున్న సూర్యవాణి స్పోర్ట్స్ క్లబ్ కు ఎంపీపీ శ్రీమతి శెట్టి నీలవేణి శుభాకాంక్షలు తెలిపారు. దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా రెండు రోజులపాటు అనంతగిరిలో నిర్వహించిన వాలీబాల్ టోర్నీలో గెలుపొందిన జట్టులకు ఎంపీపీ నీలవేణి బహుమతి ప్రధానోత్సవం చేశారు. అల్లూరి జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి లివేణుగోపాలరావుతోలి కలిసి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని క్రీడలతో పాటు చదువు పైన దృష్టి సారించి గిరిజన యువతి యువకులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ క్లబ్ నిర్వహణకు కమ్యూనిటీ హాల్ అద్దె ప్రాతిపదికన ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఎంపీపీ నీలవేణి హామీ ఇచ్చారు. మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు సహకరించాలని నిర్వాహకులు రాజ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె. రాము ఉత్తరాంధ్ర గ్రామీణ ప్రైవేట్ ప్రాక్టీస్ వైద్యుల సంఘం ప్రతినిధులు కోఆప్షన్ సభ్యుడు మదీనా,క్లబ్ ప్రతినిధులు రఘు, చందు భాస్కర్, బాబి, శ్రీరాములు అరకులోయ క్రీడ పాఠశాల కోచ్ లు చిట్టిబాబు,రాజ్ కుమార్ సీనియర్ క్రీడాకారులు కోనేపు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా నగర్ -3లో పలు అభివృద్ధి కార్యక్రమలు

## - కొండవాలు ప్రాంతంలో ప్రధాన కాలువలు శుభ్రత,పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టిన గంకల కవిత అప్పారావు



కంచరపాలెం (విజయభాను న్యూస్): గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 48 వ వార్డు కొండవాలు ప్రాంత పరిధిలో గల ఇందిరా నగర్ -3లో శనివారం నాడు 48 వ వార్డు కార్పొరేటర్,గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరానగర్ -3లో జరుగుతున్నటువంటి నూతన కాలువలు నిర్మాణం పరిశీలించి గుతేదారులతో మాట్లాడి అభివృద్ధి కార్యక్రమంలో జాప్యం లేకుండా నాణ్యతలో రాజీ లేకుండా నిర్మాణం చేపట్టమని తెలిపారు. ఈ సందర్భంగా వార్డులో ఇందిరా నగర్ -3లో గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన పిర్యాదు మేరకు ప్రధాన కాలువలు పరిశుభ్రపరిచే కార్యక్రమం పారిశుధ్య కార్మికులతో కలిసి చేపట్టారు.

ఈ సందర్భంగా కాలువలు శుభ్రపరిచి కాలువలకు ఇరువైపులా బ్లీచింగ్ జల్లించారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ 48 వ వార్డులో ఇందిరా నగర్ -3లో నూతన కాలువలు ఏర్పాటు చేయమని వచ్చిన పిర్యాదు మేరకు జీవీఎంసీ కౌన్సిల్ లో చర్చించి నూతనంగా కాలువలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈరోజున ఆ పనులు పరిశీలన చేయడం జరిగిందని,ఇందిరా నగర్ -3లో కాలువలలో చెత్త పేరుకుపోయి ఇబ్బందులు ఎదురుకుంటున్నట్లు వచ్చిన పిర్యాదు మేరకు పారిశుధ్య కార్మికులతో కలిసి పర్యటన చేసి సమస్య పరిష్కారం చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజలకు ఉన్న సమస్యలపై పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన అన్నారు. వార్డు ప్రజలకు ఏ సమస్య వచ్చిన అన్ని వేళలో అందుబాటులో ఉంటానని ఇటువంటి సమస్య వచ్చినా తక్షణమే తనను సంప్రదించాలని గంకల కవిత అప్పారావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాత్రివేళలో వార్డులో పర్యటన చేసి ప్రజల కష్టాలను తెలుసుకుకొని పరిష్కారం చూపిన గంకల కవిత అప్పారావు పై ఇందిరా నగర్ -3, ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

# భీమిలీ లో ఘనంగా వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి





భీమునిపట్నం : విజయభాను న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా జీ వి ఎం సీ వ వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రామునాయుడు ఆధ్వర్యంలో వార్డ్ నాయకులు తగరపువలస వై.యస్ రాజశేఖరరెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 1వార్డ్ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్, కో ఆప్షన్ నెంబర్ కోప్పల ప్రభావతి రమేష్,పద్మశాలి రాష్ట్ర డైరెక్టర్ తమ్మిన రాము,వర్కింగ్ ప్రెసిడెంట్ పందిరి విజయ్,ఉప్పాడ నాగేశ్వరావు, వెంపాడ రమణ, జీరు సుజాత,లక్ష్మి, జీ వి రమణ తదితరులు పాల్గొన్నారు అలాగే రెండవ వార్డ్ లో వార్డు ఇన్ ఛార్జ్ శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తగరపువలస బైపాస్ రోడ్డు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చెట్ల ఎల్లయ్య రెడ్డి, వార్డ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, పీతల వెంకటప్పారావు, సీనియర్ నాయకులు చిల్లా సూర్యనారాయణ, చిల్లా ప్రమీల, యువ నాయకులు చెట్ల కొత్తయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మూడవ వార్డ్ లో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి 73 వ జయంతి సందర్భంగా భీమిలి పాత బస్టాండ్, చిన్న బజారు, తోట వీధి లో ఉన్నటువంటి వైయస్సార్ విగ్రహాలకి భీమిలి జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులర్పించి తదుపరి భీమిలి గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు రొట్టెలు, పండ్లు పంచారు ఈ కార్యక్రమంలో భీమిలి 3వ వార్డు వై సి పి నాయకుడు కన్వీనర్ల ఇన్చార్జి గుండాసు మధు నాయుడు,శ్రీ నూకాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజి, మైలపల్లి లక్ష్మణరావు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, ఎర్నింటి అచ్చిబాబు, ముక్కి కృష్ణ, కోంద్రు రామసూరప్పడు,గోరపల్లి సన్యాసిరావు, చెల్లూరి గౌరీ నాయుడు, కంటుభక్త ముత్యాలరావు,ప్రగడ చంటి, ఎచ్చర్ల హరి, రాకోత్ నర్సింగ్, గేదెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు వైయస్సార్

## - రక్తదానంలో పాల్గొన్న 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్లకు జ్ఞాపికను అందచేసిన అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు



విశాఖపట్నం విజయభాను న్యూస్ : దివంగత నేత వైయస్సార్ చేసిన రాష్ట్ర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారని 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైసీపీ సీనియర్ నాయకులు కోడిగుడ్ల శ్రీధర్ అన్నారు. నగర వైసిపి పార్టీ కార్యాలయంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 41వ వార్డు వైసిపి సైన్యంతో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదే కోవలో తండ్రికి మించిన తనయుడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే సంక్షేమాన్ని అందించారని కొనియాడారు. ఏ రాష్ట్రంలోని జరగని సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తూ ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసీపీ ప్రభుత్వం అఖండ మెజార్టీతో అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. రక్తదాన శిబిరంలో అత్యధికంగా 41వ వార్డు తరపున అధికసంఖ్యలో యువకులు రక్తదానం చేశారని వారినీ ప్రోత్సహించిన 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ మరియు శ్రీధర్ కి వైఎస్సార్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు అభినందించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి 41 వ వార్డు నాయకులు వెలంగిని రావు, కుమార్, చిన్ని, ప్రభాత్, రమేష్, చరణ్, మనోజ్, గోవింద్, శ్రీను మహిళా కార్యకర్తలు అన్నపూర్ణ, దేవి తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ లో ఘనంగా వై.ఏస్.అర్ జయంతి వేడుకలు



పరవాడ (విజయభాను న్యూస్) : మండల కేంద్రం పరవాడ గ్రామంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత వై.ఎస్ రాజ్ శేఖర్ రెడ్డి 74 వ జయంతి సందర్భంగా పరవాడ సంతబయలు వద్ద వై.ఎస్ రాజ్ శేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి ముఖ్య అతిధులు గా విచ్చేసిన రాష్ట్ర సీ ఈ సీ సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు తో మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కటింగ్ చెయ్యడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పల రాజు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మండల జె సీ ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పి.బోనంగి సర్పంచ్

బండారు కల్పన రాజ్ శేఖర్, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, కలపాక ఎంపీటీసీ సప్ప ప్రభ సన్యాసిరావు, వాడచీపురుపల్లి ఎంపీటీసీ గెడ్డం పుష్ప చంద్రరావు, పి ఏ సీ ఎస్ డైరెక్టర్ మడక సూరిబాబు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి పి నాయకులు డెక్క శ్రీనివాసరావు,బొంది అచ్చిబాబు, బొద్దపు చిన్నా రావు, భాస్కర్, బొండా హరి సురాడ తాతారావు,పైల పైడం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, విజయభాను న్యూస్** : విశాఖ దక్షిణ నియోజకవర్గం 38 వ వార్డు పరిధిలో గల శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వద్ద సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు బీసీ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర కార్య వర్గ సభ్యులైనటువంటి సిహెచ్ వెంకటే శ్వరరావు, కోటా రమేష్ ఆధ్వర్యంలో కీర్తి శేషులు స్వర్గీయ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి కొణతాల శ్రీనివాస్ హాజరై ఘన నివాళులు అర్పించడం జరిగింది తదుపరి పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవారి గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని ఫీజు రియం బర్స్మెంట్ ఆరోగ్యశ్రీ మొదలైన ఎన్నో కార్యక్రమాలు ఆయన హయాంలోనే చేయడం జరిగిందని ఈ యొక్క కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బీసీ సంక్షేమ సేవా సంఘం మరియు హ్యూమన్ రైట్స్ సభ్యులు కే.కాత్యాయని, అన్నపూర్ణ, నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యం

**- పలు అభివృద్ధి భవనాలను ప్రారంభించిన డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు, కలెక్టర్ రవి పటాన్ శెట్టి.**



మాడుగుల(విజయభాను న్యూస్): మండలం లోని పలు గ్రామాలలో నిర్మించిన అభివృద్ధి భవనాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు, కలెక్టర్ రవి పటాన్ శెట్టి ప్రారంభించారు. మండల పరిధిలో ముషిడిపల్లి గ్రామంలో 40 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన నూతన సచివాలయ భవనాన్ని, కాశీపురం గ్రామంలో 20.80 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, 20.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ (గ్రామీణ ఆసుపత్రి) భవనాన్ని, తెనుగుపూడి గ్రామం లో నూతన గ్రామ సచివాలయ భవనం,వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ (గ్రామీణ ఆసుపత్రి) భవనాలు ప్రారంభించారు. ఆసుపత్రి లో అందిస్తున్న అరోగ్య సేవలపై, అందుబాటులో ఉంచవలసిన మందులపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అభివృద్ధి భవనాలు ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు అందుబాటలోకి తీసుకుని వస్తున్నామని గ్రామస్తులతో మంత్రి వెల్లడించారు. అనంతరం దివంగత నేత రాష్ట్ర వైఎస్ రాజశేఖర్ రెడ్డి నూతన విగ్రహన్ని ఆవిష్కరించిన తదుపరి వారి జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు అనురాధ, నాలుగు మండలాల నాయకులు ప్రజా ప్రతినిధులు, మండల గ్రామ స్థాయి అధికారులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గూడ్స్ అసోసియేషన్ కు సహాయ సహకారాలు అందిస్తా... మాజీ మంత్రి ఎమ్మెల్యే కన్నబాబు

**- అమరావతి మినీ గూడ్స్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నబాబు...**

**- వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఎంపీ గీత విశ్వనాథ్..**



కాకినాడ రూరల్ (విజయ భాను న్యూస్) : అచ్చంపేట జంక్షన్ వద్ద అమరావతి మినీ గూడ్స్ అండ్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ను ఎమ్మెల్యే కన్నబాబు, ఎంపీ వంగ గీతా విశ్వనాథ్, డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళు లర్పించి రిబ్బన్ కట్ చేసి అసోసియేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి గూడ్స్ అసోసియేషన్ కు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని, అందరూ కలిసికట్టుగా ఐకమత్యంతో మెలగాలని స్పష్టం చేశారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు ఏడిద రాజు కు యూనియన్ సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు తిమ్మాపురం గ్రామ సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి లింగ రవి, జంగా గగరిన్, వరప్రసాద్, యూనియన్ నాయకులు నాయుడు ఓనర్స్ అండ్ డ్రైవర్స్ పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ స్థానం పదిలం

**- సంక్షేమ పథకాల రథసారధి వైయస్సార్ - ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించిన వ్యక్తి వైఎస్సార్**

**- 29వ వార్డులో ఘనంగా వైయస్సార్ జయంతి ఉత్సవాలు**

**- వైయస్సార్ కు ఘన నివాళులర్పించిన దక్షిణ నియోజకవర్గ సీనియర్ నాయకులు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్**



విశాఖ దక్షిణం (విజయభాను న్యూస్): దక్షిణ నియోజకవర్గం జీవీఎంసీ 29వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటీ నారాయణ రావు ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 74 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ నియోజకవర్గం సీనియర్ నాయకులు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధకర్ హాజరయ్యారు.

దండూబాజర్ సచివాలయం దగ్గర ముఖ్య అతిధి సీతంరాజు సుధాకర్ దివంగత రాజశేఖర్ రెడ్డి ఫోటో కి పులా మాలలు వేసి, నివాళులు అర్పించి, అనంతరం కేక్ కట్ చేసి సుమారు 300 మంది పేద మహిళలుకు చీరలు పంపిణీ ,మెడికల్ క్యాంపు, బ్లాడ్ డొనేషన్ క్యాంపు, వయోవృద్ధులకు భోజనం,మొద" కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఆయన 5 సంవత్సరాలు పరిపాలించిన ఆయన చేసిన సేవలు మాత్రం అనునిత్యం ప్రజల గుండెల్లో నిలిపోయింది కాబట్టే ఆయన ఇంకా ప్రజల హృదయాల్లో బ్రతికే వున్నారు అని గుర్తు చేశార. రైతు బంధావుడు,మహిళా పక్షపాతి, అబరభగీరధుడు దివంగత డా.వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. అనంతరం స్థానిక వార్డ్ కార్పొరేటర్ ఉరికిటీ నారాయణ రావు మాట్లాడుతూ, తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల గుండెచప్పుడు పులివెందుల పులి బిడ్డ శత్రువులను నిద్ర లేకుండా చేసిన వ్యక్తి చనిపోయి కొన్ని సంవత్సరాలు అయినా ప్రజల్లో గుండెల్లో చిరు స్థానం ఉన్న మనిషి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే అని తెలిపారు. ఒక మనిషి నవ్వితే గుర్తుకు వచ్చే వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి. అసెంబ్లీలో గడగడలాడించే వ్యక్తి కోయి కోయి కుయి అంటూ చెప్పిన వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మీరు లేని లోటు ఎప్పటికీ మరవలేము మా గుండెల్లో మా బతుకుల్లో బతికే ఉన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్న జానకిరామ్, బత్తి నవీన్, స్థానిక వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు, మహిళా నాయకులు కన్వీనర్స్, గృహ సారధిలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అనంతగిరి మండల సమస్యలపై ఉమ్మడి జిల్లా జిల్లాపరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రని కలిసి వినతి పత్రం ఇచ్చిన జెడ్పీటీసీ గంగరాజు, టోకురు సర్పంచ్ మొసియ



అనంతగిరి, విజయభాను న్యూస్ : విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల జడ్పీ చ్కెర్మన్ జల్లిపల్లి.సుభద్రకి అనంతగిరి మండల సమస్యలపై అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు చైర్మన్ జల్లిపల్లి.సుభద్ర తో వారు మాట్లాడుతూ టోకూరు పంచాయతీ ములియగుడ (బొర్ర జంక్షన్) లో సులభ్ కాంప్లెక్స్ మంజూరు చేయాలని వివిధ పంచాయతీలకు డ్రైనేజీలు మంజూరు చేయాలని కోరారు చైర్మన్ సానుకూలంగా స్పందించి తప్పకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు .ఈకార్యక్రమంలో దీసరి లక్ష్మణరావు, నరాజీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగించిన మహోన్నత వ్యక్తి వైఎస్ఆర్ కలపాక సర్పంచ్ బొండా కనకారావు



పరవాడ (విజయభాను న్యూస్) : ప్రజా సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగించిన మహోన్నత వ్యక్తి కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు.. శనివారం పరవాడ మండలం కలపాక పంచాయతీ పరిధిలో రాజన్న జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ బొండా కనకారావు హాజరయ్యారు.. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. జోహార్ వైయస్ఆర్ జోహార్ వైయస్ఆర్ అని నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న మరణించి కొన్ని సంవత్సరాలు గడిచిన ప్రతి పేదవాడు గుండెలో ఆయన చెరస్థాయిగా నిలిచారన్నారు.. రాజన్న పాలనలో ఆయన చేసిన సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు రాజన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నృత్యసోయగాల... "సత్యభామ"

**-"వాగ్దేవీ ప్రసాద్"కు 'వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి యువపురస్కారం' ప్రదానం**

**-భేషుగ్గా తొలిరోజు కూచిపూడి, భరతనాట్యం, ఒడిస్సీ, మోహినీయాట్టం ప్రదర్శనలు**



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : నృత్య సోయగాలు హెుయ లొలికించాయి. రసహృదయాలను శృతిచేశాయి. నైపుణ్యాలకు గీటు రాయి వంటి ప్రతిభకు పుర స్కారాలు దక్కాయి. 'సత్యభామ యువ నృత్యోత్సవం' పేరిట నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ(ఎన్ఎండీఏ) కళాభారతి వేదికగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న రెండు రోజుల తొమ్మిదవ అఖిల భారత నృత్యోత్సవాలు శనివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. ద డ్యాన్స్ ఇండియా సంపాదకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్(గౌడ్) సంచాలకత్వంలో జరిగే ఈ ఉత్సవాలను గౌరవ అతిథులు ఆదాయపన్నుల శాఖ కమిషనర్ సూడగాని రవిశంకర్ నారాయణ్, జాయింట్ కమిషనర్ సీజీఎస్టీ మహ్మద్ ఆలీ ఎన్, ఆదాయపన్నుల శాఖ అదనపు కమిషనర్ శంకర్ పాండే, ఎస్సార్కే ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ సీఎండీ ఎమ్మెస్సెన్ రాజు, రైటర్స్ అకాడెమీ ఛైర్మన్ వీవీ రమణమూర్తి, కూచిపూడి-సిద్ధేంద్రయోగి కళాపీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, అంతర్జాతీయ నృత్యోత్సవ నిర్వహణ నిపుణులు సాయి వెంకటేష్ (కర్ణాటక), జగబంధు జెనా(ఒడిషా) లాంఛనంగా జ్యోతి వెలిగించి ఉత్సవాలను ప్రారంభించారు

**ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానం :** నిర్వాహకుల తరపున కూచిపూడి అగ్రహారానికి చెందిన యక్షగాన ప్రవీణుడు వేదాంతం వాగ్దేవీ ప్రసాద్ అతిథులు 'వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి యువపురస్కారం' ప్రదానం చేశారు. యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్(దుబాయి)కి చెందిన తెన్నేటి శ్రావణికి 'పద్మశ్రీ' డా.కె.శోభానాయుడు యువ పురస్కార' ప్రదానం జరింది.

# ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపించే వ్యక్తి వైయస్సార్

- ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగించిన మహానేత
- తండ్రి వైయస్సార్ బాటలోనే తనయుడు జగన్ సంక్షేమ పాలన అందిస్తున్నారు
- నగర పార్టీ కార్యాలయంలో ఘనంగా వైస్సార్ జయంతి వేడుకలు







మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగించిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బా రెడ్డి అన్నారు. మద్దిలపాలెం, కృష్ణా కాలేజ్ రోడ్డు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో వై.యస్.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కటింగ్, రక్తదాన కార్యక్రమం జరిగింది.

ఈ రక్తదాన కార్యక్రమం లో సుమారు 100 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పరితపించిన గొప్ప వ్యక్తి, ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని, ప్రతి ఇంట్లో గొప్ప చదువులు చదవాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని తపించిన మహానేత వైస్సార్ అన్నారు. స్వర్గీయ వైయస్సార్ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.

జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ తండ్రి బాటలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు మించి నవరత్నాల పేరిట సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. విశాఖ పట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో జిల్లా అధ్యక్షులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో జిల్లా ఎస్.సి విభాగం అధ్యక్షులు బోని శివ రామ కృష్ణ నిర్వహణ లో చీరల పంపణి కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమం లో శాసనమండలి సభ్యులు రవింద్ర బాబు, వరుదు కళ్యాణీ, శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు (అవంతి), తిప్పల నాగి రెడ్డి, మాజీ మంత్రి వర్యులు పసుపులేటి బాలరాజు, మాజీ శాసన సభ్యులు ఎస్.ఎ. రెహ్మాన్, కుంభా రవి బాబు, తైనాల విజయ కుమార్, చైర్మన్లు కేకే రాజు, కోలా గురువులు, సీతంరాజు సుధాకర్, సుజాత సత్యనారాయణ, సుజాత నూక రాజు, మాధవి వర్మ, పళ్ళ చిన్న తల్లి, జోనల్ ఇన్ ఛార్జ్ అల్లంపల్లి రాజబాబు, పిలా వెంకట లక్ష్మి , జానకి రామ్, బొల్లవరపు జాన్ వెస్లీ, చొక్కాకుల లక్ష్మి వెంకట్రావు, సన్నీ కృష్ణ (ఆల్ఫా కృష్ణ), కొల్లి సింహాచలం, జోన్ అనుబంధ ఇన్ చార్జ్ (విజయ నగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలు) చొక్కాక్కల వెంకట రావు, పీలా వెంకట లక్ష్మి, అల్లంపల్లి రాజు బాబు, డా.తుల్లి చంద్ర శేఖర్ రావు, కలిదిండి బద్రీనాథ్, జిల్లా అనుబంధ విభాగాలు తిప్పల వంశీ రెడ్డి , అడ్డాల కృపా జ్యోతి, మాన్యాల శ్రీనివాస్, బోని శివ రామ కృష్ణ, పెంద్ర అప్పన్న, నమ్మి లక్ష్మణరావు, వానపల్లి ఈశ్వరరావు, బయ్యవరపు రాధ, బోండా ఉమామహేశ్వర రావు, ప్రేమ బాబు, అద్దేపల్లి రవిబాబు పార్టీ ముఖ్య నాయుకులు రవి రెడ్డి, ఉడా రవి, సతీష్ వర్మ, కాశి కోడిగుడ్ల శ్రీధర్, పేర్ల విజయ చందర్, చొక్కర శేఖర్,నడింపల్లి కృష్ణ రాజు, పేడాడ రమణి కుమారి, అంగ రామ ప్రసాద్ కార్పొరేటర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, రాష్ట్ర ,జిల్లా వివిధ డైరెక్టర్లు, వార్డు పార్టీ అభ్యర్థులు, పార్టీ మండల మరియ వార్డు అధ్యక్షులు, ఎంపిటిసిలు, పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ మహిళా నాయకులు, రాష్ట్ర, జిల్లా, వార్డు, మండలం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు, పార్టీ కార్యకర్తలుతదితరలు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### కళింగ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



ద్వారకా నగర్ (విజయభాను న్యూస్) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్య, వైద్యం, సంక్షేమం నిరుపదలకు ఉచి తంగా అందించాలనే లక్ష్యంతో వినూత్న మార్పులు తీసుకు వచ్చి అభివృద్ధి పదంలో నడిపించిన మహానేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలిలో వేమన మందిరం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర భరత్ మాట్లా డుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ఆ మహానేత స్వర్ణయగంలో పరిపాలన కొనసాగించారని పేర్కొన్నారు. ఆ మహానేత మరణాంతరం తెలుగుదేశం పార్టీ హయాంలో అభివృద్ధి కుంటు పడిందని, వైయస్సార్ తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి హయంలో మళ్లీ అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేస్తూ సీఎం జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎం గా చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో పలువురు కళింగ కార్పొరేషన్ డైరెక్టర్లు, వైకాపా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు ఐటి మహాసభలకు

### మంత్రి అమర్నాథ్ కు ఆహ్వానం



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : ఆగస్టు 6వ తేదీన సింగపూర్ లో జరగనున్న సింగపూర్ ఎక్స్-పో లో పాల్గొనవలసిందిగా ప్రపంచ తెలుగు ఐటీ మహాసభల ప్రతినిధులు శనివారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను ఆహ్వానించారు. మంత్రి అమర్నాథ్ ను స్థానిక సర్క్యూట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆహ్వాన పత్రం అందించడంతోపాటు, ఎక్స్పో పోస్టర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. మంత్రి అమర్నాద్ ను కలిసిన వారిలో ప్రపంచ తెలుగు ఐటీ కౌన్సిల్ చైర్మన్ ఎం.సందీప్ కుమార్, కౌన్సిల్ మెంబర్ జి.రాకేష్, తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కే.పవన్, తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సోమశేఖర్ రెడ్డి, ఏ.పీ.ఐ.టి.ఏ. జనరల్ మేనేజర్ సి హేమచంద్ర రెడ్డి ఉన్నారు.

## గీతంలో స్మార్ట్ నానోటెక్నాలజీ సదస్సు ముగింపు

సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా గత రెండు రోజులుగా స్మార్ట్ నానో టెక్నాలజీ పై నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ పరిశోధకులు సమాజహిత సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. గీతం విశ్వవిద్యాలయాన్ని పరిశోధనల విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దడానికి అధునాతన ప్రయ్షొగశాలల ఏర్పాటు జరుగుతోందన్నారు. ఇంజనీరింగ్, సైన్స్, వైద్యవిభాగాల మధ్య సంయుక్త అధ్యయనాలు నానో టెక్నాలజీ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞాన విస్తరణలో అవసరమన్నారు. దక్షిణ కొరియా కు చెందిన ఇన్హ విశ్వవిద్యాలయం క్రియెటివ్ రీసెర్చ్ సెంటర్ డైరక్టర్ ప్రొఫెసర్ జోవాన్ కిమ్ స్మార్ట్ నానో టెక్నాలజీ పై జరిగే పరిశోధనలో భారతీయ పరిశోధకులతో కలిసి పనిచేయడానికి తాము ఆసక్తితో ఉన్నామన్నారు.

## సంక్షేమ సారథి వైయస్సార్

### విశాఖ ఉత్తర పార్టీ కార్యాలయంలో ఘనంగా వై.ఎస్.ఆర్ జయంతి వేడుకలు





సీతమ్మధార (విజయ భాను న్యూస్) : దేశంలోనే సంక్షేమ సారధిగా మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరుగాంచారని రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు పేర్కొన్నారు. స్వర్గీయ డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆద్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కటింగ్ మరియు స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మరపురాని మహా నేత స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి సుబిక్ష పాలన స్వర్ణ యుగాన్ని తలపించి నదని, ఆయన ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ,ఇందిరమ్మ ఇల్లులు, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తో పాటు అనేక సంక్షమ పదకాలు ప్రవేశపెట్టి తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అదే స్పూర్తితో ఆయన తనయుడు ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి నేడు అన్ని వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందరి అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీ.కే.పీ.సీ.పీ. ఐ.ఆర్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకట రావు, రాష్ట్ర కార్యదర్శి, పాడేరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి, ఆళ్ళ లీలావతిశ్రీనివాసరావు, పెద్దిశెట్టి ఉషశ్రీ, కంటిపాము కామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కె.వి.యన్ శశికళ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి బాబా, మాజీ కార్పొరేటర్లు బాక్సర్ రాజు, జి.వి.రమణి, బులుసు జగదీశ్, వార్డు అధ్యక్షులు పైడి రమణ, పీలా వెంకట లక్ష్మీ, జుబైర్, కె.పి.రత్నాకర్, పి.సునీత, దుప్పలపూడి శ్రీనివాసరావు, డైరెక్టర్లు నూకరాజు, పాండవ శ్రీను, పైడి శ్రీను, రయుడు శ్రీను, దిడ్డి రమేష్, ప్రసాద్, మధు, ఆఫ్రోజ్, ప్రసన్న రెడ్డి, ఐ.రవికుమార్, సీనియర్ నాయకులు, మహిళలు అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com